SRI CHINTALAPATI VARA PRASADA MURTHY RAJU
GOVERNMENT DEGREE COLLEGE
GANAPAVARAM-534 198
ESTD. 1972 • AFFILIATED TO ADIKAVI NANNAYA UNIVERSITY • ACCREDITED NAAC 'B'

S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE, GANAPAVARAM

DEPARTMENT OF COMMERCE

# CERTIFICATE

This is to certify that the project work titled "Reserve Bank of India" submitted by G.Jhansi, III B.Com(GEN) with H.T.No.193338100011 has been carried out under my supervision during the academic year 2021-2022.

Signature of the Internal Examiner

Signature of the .H.O.D

SRI CHINTALAPATI VARA PRASADA MURTHY RAJU
GOVERNMENT DEGREE COLLEGE GANAPAVARAM-534 198
ESTD. 1972 • AFFILIATED TO ADIKAVI NANNAYA UNIVERSITY • ACCREDITED NAAC 'B'

S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE. GANAPAVARAM

DEPARTMENT OF COMMERCE

# PROJECT ON


# RESERVE BANK OF INDIA

By:


NAME: G.Jhansi
REG. No: 193338100011

Under the guidance of:

Smt. B. Rani Durga, M.Com., Lecturer in Commerce
Smt. P. Bala Manikanta, M.Com., Lecturer in Commerce


S.Ch.V.P.M.R
Govt. Degree College
Name :- G. Jhansi
RollNo:-
193338100011
Group :- III B.Com [General]
Topic Name :-
Reserve Bank Of India.


Project Work.



శక్తి కాంత్ దాస్

[ప్రస్తుత RBI గవర్నర్]

# Index


* రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపన
* రిజర్వు బ్యాంక్ గవర్నర్లు
* రిజర్వు బ్యాంకు ద్రవ్య విధానం
* లక్ష్యాలు
* రిజర్వు బ్యాంకు రేటు
* రిజర్వు బ్యాంకు రేట్లు
* నగదు నిల్వల నిష్పత్తి (CRR) శాసనాత్మక ద్రవ్యత్వ నిష్పత్తి (SLR)
* బహిరంగ మార్కెట్ వ్యవహారాలు
* డైరెక్టర్ల బోర్డు
* ఆర్థిక స్థిరత్వం సాధించడంలో రిజర్వు బ్యాంకు ద్రవ్య విధాన పాత్ర
* భారత రిజర్వు బ్యాంకు ద్రవ్య విధాన మదింపు

# రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపన :-

భారతీయ రిజర్వ్ బ్యాంక్ భారతదేశపు కేంద్ర బ్యాంకు ఈ బ్యాంకును 1935 ఏప్రిల్ 1 న భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారము స్థాపించడం జరిగింది. స్థాపించబడినప్పటి నుండి దాని ప్రధాన స్థావరం కోల్‌కతలో ఉంది తర్వాత ముంబాయి నగరంలో ఉంది. ప్రారంభంలో ఇది ప్రైవే-టు వాటాదారులలో ఉన్ననూ 1949 లో జాతీయం చేయబడిన తర్వాత భారత ప్రభుత్వం ఆధీనంలో ఉంది. రిజర్వ్ బ్యాంకుకు దేశవ్యాప్తంగా 22 ప్రాంతీ-య కార్యాలయాలు ఉన్నాయి.

భారతదేశం యొక్క రిజర్వ్‌బ్యాంకు మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత వారు ఆర్థిక సమస్యల ప్రతిస్పందనకు 1935 ఏప్రిల్ 1 న స్థాపించబడింది. భారతదేశం యొక్క రిజర్వ్‌బ్యాంకు జారీ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ద్వారా మార్గదర్శకాలు ఆధారంగా ఉన్నది. ఆర్బీఐ చట్టం 1934 గా ఈ మార్గదర్శ-కాలను ఆర్బీఐ పని శైలి స్పష్టంగా తన పుస్తకంలో డా. బి ఆర్ అంబేద్కర్ సమర్పించారు. 1926 రాయల్ కమీషన్ సిఫారసుల ఆధారంగా ఏర్పాటు చేశా-రు. ఆర్బీఐ యొక్క అసలు ఎంపిక. లయన్, పామ్ ట్రీ యొక్క సెరిటే పొంది తూర్పు భారతదేశం యొక్క జాతీయ జంతువు సింహం మార్పు-దానికి నిర్ణయించుకున్నారు. ఆర్బీఐ సెంట్రల్ ఆఫీసు కలకత్తా లో స్థాపించబడింది. కాని 1937 ఆర్బీఐ బర్మా జపనీస్ ఆక్రమణ కాలంలో యనహా బర్మా యొక్క కేంద్ర బ్యాంకు వ్యవహరించారు. బాంబే (ప్రస్తుతం ముంబై) (1942- 45 కు మార్చాలి) ఇది "రూపాయి సమస్య దానియాలం దాని పరిష్కారం" అని పేరు పెట్టారు హిల్టన్ యంగ్ కమీషన్ సమర్పించారు.




భారతీయ రిజర్వ్ బ్యాంక్ (Reserve Bank of India)
[RBI] భారతదేశపు కేంద్ర బ్యాంకు. ఈ బ్యాంకును 1935, ఏప్రిల్ 1న
భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారము స్థాపించారు.
స్థాపించబడినప్పటి నుండి దీని ప్రధాన స్థావరం కోలకతలో ఉంది.
తర్వాత ముంబాయి నగరంలో ఉంది. ప్రారంభంలో ఇది ప్రైవేటు
యజమాయిషీలో ఉన్ననూ 1949 లో జాతీయం చేయబడిన తర్వా
-త భారత ప్రభుత్వం ఆధీనంలో ఉంది.




**RBI**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా [RBI] బ్యాంకుల పై కొరడా ఝులిపిస్తోంది. నిబంధనలు పాటించని బ్యాంకుల లైసెన్సులు రద్దు చేయడం, భారీ జరిమానా విధించడం, ఇతర ఆంక్షలు విధిస్తూ చర్యలు చేపడుతోంది. ఇటీవలే తాజాగా యస్ బ్యాంకు కు భారీ షాకిచ్చింది. ఆర్బీఐ మహారాష్ట్రకు చెందిన ఇండిపెండెన్స్ కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ లైసెన్సును ఆర్బీఐ రద్దు చేసింది నిబంధనలు పాటించనందున బ్యాంకింగ్ కార్యకలాపాలను నేటి చేస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. బ్యాంకు ఆర్థిక పరిస్థితులను పరిశీలించి తీసుకుని గత సంవత్సరం కొన్ని ఆంక్షలు విధించాయని తెలిపింది. ఈ నిర్ణయంతో ఆరు నెలల వరకు వినియోగదారులు విత్‌డ్రా చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో కస్టమర్ల డిపాజిట్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ బ్యాంకు లైసెన్సును రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది.

బర్మాకి 1947 వరకు, అయితే 1947 లో భారతదేశం రెండుగా విభజన తర్వాత 1937 లో భారతదేశ కూటమి నుండి విడిపోయినప్పుడు అయినప్పటికి బ్యాంకు పాకిస్తాన్ కేంద్ర బ్యాంకు జూన్ 1948 వరకు పాకిస్తాన్ స్టేట్ బ్యాంక్ కార్యకలాపాలు ప్రారంభించింది. ఉన్నప్పుడు పనిచేసారు. ఒక వాటాదారులు బ్యాంకు ఏర్పాటు అయింది ఆర్బిఐ పూర్తిగా భారతదేశం ప్రభుత్వం ద్వారా దాని జాతీయం నుంచి 1949 లో యాజమాన్యంలో పనిచేసారు.

## రిజర్వ్ బ్యాంకు గవర్నర్లు

1. ఓస్బోర్న్ స్మిత్ (1935 - 1937)
2. జేమ్స్ టేలర (1937 - 1943)
3. సి. డి. దేశ్‌ముఖ్ (1943 - 1949)
4. బెనగల్ రామారావు
5. కె. జి. అంబెగాంకర (1957)
6. హెచ్. వి. ఆర్. అయ్యంగార (1957 - 1962)
7. పి. సి. భట్టాచార్య (1962 - 1967)
8. ఎల్. కె. ఝా (1967 - 1970)
9. బి. ఎన్. ఆదార్కర (1970)
10. ఎస్. జి. సేన గుప్తా (1975)
11. ఎస్. జగన్నాథన (1970 - 1975)
12. కె. ఆర్. పూరి (1975 - 1977)
13. మైదవోలు నరసింహ (1977)
14. ఐ. జి. పటేల్ (1977 - 1982)

15. మన్మోహన్ సింగ్ (1982 - 1985)

16. ఎ. ఘోష్ (1985)

17. ఆర్. ఎన్. మల్హోత్రా (1985 - 1990)

18. ఎస్. వెంకటరామన్ (1990 - 1992)

19. సి. రంగరాజన్ (1992 - 1997)

20. బిమల్ జలాన్ (1997 - 2003)

21. వై. వేణుగోపాల్ రెడ్డి (2003 - 2008)

22. దువ్వూరి సుబ్బారావు (2008 - 2013)

23. రఘురాం గోవింద రాజన్ (2013 - 2016)

24. ఉర్జిత్ పటేల్ (2016 - 2018 dec 11)

25. శక్తికాంత దాస్ (2018 - ప్రస్తుతం)

## రిజర్వు బ్యాంకు ద్రవ్య విధానం

ఆర్థికవ్యవస్థలో కొన్ని ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి ద్రవ్యం ద్వారా రిజర్వుబ్యాంకు చేపట్టే విధానాన్ని ద్రవ్య విధానం అంటారు. ద్రవ్యం అంటే నాణాలు, కరెన్సీ నోట్లు మాత్రమే కాదు. ఆర్థికవ్యవస్థలో బ్యాంకులు సృష్టించే ఉత్పన్న డిమాండ్ డిపాజిట్లు కాలపరిమితి. డిపాజిట్లు కూడా ద్రవ్యం ($M_1$, $M_3$) పరిధిలోకి వస్తాయని మనం ఇదివరకే తెలుసుకున్నాం. ఆర్థికవ్యవస్థలో ద్రవ్య పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం మొత్త-పరిమాణం ముఖ్యంగా ద్రవ్య పరిమాణం ఉంటాన్ని పెంచడానికి. వ్యాపార చక్రాలు ఏర్పడటానికి కారణమవుతుంది. కాబట్టి ఈ సమస్యలను నియంత్రించి కొన్ని నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వుబ్యాంకు ద్రవ్యవిధానం ద్వారా కృషి చేస్తుంది.

## లక్ష్యాలు :-

* ధరల స్థాయి నియంత్రణ, ద్రవ్యోల్బణ రేటుల నియంత్రణ
* సంపూర్ణ ఉద్యోగిత సాధించడం
* మారకద్రవ్య రేట్లలో స్థిరత్వం నెలకొల్పడం ద్వారా చెల్లింపుల శేష సమతౌల్యం సాధించడం
* ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం.

## ద్రవ్య విధానం అమలులోని దశలు

భారత రిజర్వ్ బ్యాంకు అనుసరిస్తున్న ద్రవ్య విధానంలో మూడు విభిన్న దశలను స్పష్టంగా గుర్తించవచ్చు అవి:

* 1952 - 1972 సంవత్సరాల మధ్య అనుసరించిన నియంత్రిత విస్తరణ దశ
* 1972 - 1991 మధ్య అనుసరించిన కుదింపు దశ
* 1991 నుంచి అనుసరిస్తున్న 'విస్తరణ' దశ

## మొదటి దశ - నియంత్రిత విస్తరణ

1952 సంవత్సరం నుంచి 1972 వ సంవత్సరం వరకు భారత రిజర్వ్ బ్యాంకు పాటించిన ద్రవ్య విధానాన్ని నియంత్రిత విస్తరణ విధానంగా వివరించవచ్చు. ఆర్థికాభివృద్ధికి అవసరమైన విత్త సౌకర్యాన్ని కల్పించడంతో పాటు యుక్తమైన స్థాయిలో ధర స్థిరత్వాన్ని నెలకొల్పడం దీని ఉద్దేశం. ప్రణాళికలలోని ఆర్థికాభివృద్ధిని సాధించడానికి నిర్ణయించిన భారతదేశంలో పెట్టుబడిదార్ల న్యాయమైన పెట్టుబడి డిమాండ్‌ను పూరించడానికి కాని. పరపతి పరిమాణాలను దారితీస్తే ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం కోల్పోయే ప్రమాదం ఉంది. కావున రిజర్వ్ బ్యాంకు తన ద్రవ్య విధానం ద్వారా ఆర్థికవ్యవస్థలో ద్రవ్య సప్లైని విస్తరిస్తూ ధరల పెరుగుదలను వివిధ ద్రవ్య విధాన పరికరాల ద్వారా అదుపు

- చేసిందని యస్. యల్. సిన్హా పేర్కొన్నారు.

## రెండవ దశ - ద్రవ్యోల్బణ అదుపు ద్రవ్య విధానం

భారతదేశ ఆర్థికవ్యవస్థ 1972 నుంచి హెచ్చుస్థాయి ద్రవ్యోల్బణం పరిస్థితుల్లో వ్యవహరించింది. ఇందుకు ద్రవ్య సప్లై పెరగడం. బ్యాంకు పరపతి విస్తృతపరచడం. వ్యవసాయ ఉత్పత్తుల్లో ఒడిదుడుకులు రావడం. ప్రభుత్వాలు అసంగతమైన ఆర్థిక విధానాలను అనుసరించడం మొదలైనవిగా భావించవచ్చు. ఇందుకు తోడు కొన్ని అంతర్జాతీయ కారణాలు కూడా పరిస్థితిని దుర్లభం చేశాయి. వాటిలో ముఖ్యమైనవి. అంతర్జాతీయ ముడిచమురు ధర పెరగడం గల్ఫ్‌యుద్ధం. ప్రపంచ ద్రవ్యోల్బణం. ఈ నేపథ్యంలో నియంత్రిత విస్తరణ విధానం అనుచితం కాదు. కాబట్టి దాన్ని విడిచి అనేక పరిమాణాత్మక. గుణాత్మక పరికరాలను వినియోగించి ద్రవ్య సప్లైని కుదించి ద్రవ్యోల్బణాన్ని అదుపుచేయడం జరిగింది.

## మూడవ దశ - విస్తరణ విధానం

1991 వ సంవత్సరంలో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టిన తరువాత విశ్వవ్యాప్తంగా అనుసరిస్తున్న అల్ప వడ్డీరేటు విధానాన్ని రిజర్వ్ బ్యాంకు అనుసరిస్తుంది. ఈ విధానాన్ని విస్తరణ విధానం అంటారు. ఈ విధానం వల్ల ఆర్థికవ్యవస్థలో పెట్టుబడులు పెరిగి ఆర్థికవ్యవస్థ గణనీయ గట్టి పురోగతిని సాధించింది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు గణనీయంగా పెరిగి చెల్లింపుల శేషంలో మంచి ఫలితాలను సాధించడం జరిగింది. అయినప్పటికి ద్రవ్యోల్బణ పరిస్థితి ఉత్పన్నమైనప్పుడు రిజర్వ్ బ్యాంకు వడ్డీరేటును పెంచి ధరలను అదుపులో పెట్టగలుగుతుంది.

## ద్రవ్య విధాన అమలు తీరు

రిజర్వ్ బ్యాంకు ఆధీనంలో ఉండే పరపతి నియంత్రణ పరికరాలను ద్రవ్య విధాన పరికరాలుగా కూడా పరిగణించవచ్చుని మనం ఇదివరకే తెలుసుకున్నాం. ఈ పరికరాల సహాయంతో భారత రిజర్వ్ బ్యాంకు ద్రవ్య విధానాన్ని అమలుపరిచే తీరును తెలుసుకొందాం.

### బ్యాంకు రేటు

వ్యాపారవేత్తలు తయారుచేసి వాణిజ్య బ్యాంకులతో ఒకసారి డిస్కౌంట్ చేయబడిన వినిమయ బిల్లును రిజర్వ్ బ్యాంకు ఏ రేటు వద్ద పునః డిస్కౌంట్ చేసి ఋణాలను ఇస్తుందో ఆ రేటును బ్యాంకు రేటు అంటారు. ఇది బ్యాంకుల ఋణాల వడ్డీరేట్ల తీరును తెలియచేస్తుంది. ప్రతి వాణిజ్య బ్యాంకు పాటించే ఋణాల రేటు ఈ రేటు పై ఆధారపడి ఉంటుంది. 1930 దశకంలో ఉన్న పరిస్థితికి అనుగుణంగా రిజర్వ్ బ్యాంకు చౌక ద్రవ్య విధానాన్ని (cheap Money policy) పాటించి వడ్డీరేటును అతి తక్కువ స్థాయిలో ఉండే 3% వద్ద నిర్ణయించింది. ఈ రేటు 1953 నవంబరు వరకు స్థిరంగా ఉంచడం జరిగింది. ఈ రేటును 1954 లో 3.5% కు పెంచడం జరిగింది. 1981 సం॥ జూలైలో 10% పెంచిన బ్యాంకు రేటును తరువాత 10 సంవత్సరాల వరకు స్థిరంగా ఉంచడం జరిగింది. బ్యాంకు రేటులోని మార్పులను పట్టిక -15.1 ద్వారా స్పష్టంగా తెలుసుకోవచ్చు. బ్యాంకురేటు అక్టోబర్ 1991 సంవత్సరం గరిష్ఠ స్థాయి అయిన 12% కు చేరుకొంది. ఆ తరువాత సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ పరిస్థితుల కారణంగా వడ్డీరేటు క్రమంగా తగ్గించడం జరిగింది.

పట్టిక - 15.1

కొన్ని ఎంపిక చేయబడిన సంవత్సరాలలో బ్యాంకు రేటు

| సంవత్సరం | బ్యాంకు రేటు (%) | సంవత్సరం | బ్యాంకు రేటు (%) |
|---|---|---|---|
| 1935 | 3 | ఫిబ్రవరి 2012 | 9.50 |
| నవంబర్ 1953 | 3 | ఏప్రిల్ 2012 | 9.00 |
| డిసెంబర్ 1954 | 3.5 | జనవరి 2013 | 8.75 |
| జూలై 1981 | 10.0 | మార్చి 2013 | 8.50 |
| జూలై 1991 | 11.0 | మే 2013 | 8.25 |
| అక్టోబర్ 1991 | 12.0 | జూలై 2013 | 10.25 |
| ఏప్రిల్ 1997 | 11.0 | సెప్టెంబర్ 2013 | 9.50 |
| మార్చి 2006 | 6.0 | 7, అక్టోబర్ 2013 | 9.00 |
| నవంబర్ 2007 | 7.5 | 20, అక్టోబర్ 2013 | 8.75 |
| | | 28, జనవరి 2014 | 9.00 |

మార్చి 2006 నాటికి బ్యాంకురేటు 6% ఉండేది. కాని ద్రవ్యోల్బణ పరిస్థితులు తీవ్ర ఉత్పన్నమవడం వల్ల బ్యాంకురేటును నవంబర్ 2007 నాటికి 7.5% కు ఫిబ్రవరి 2012 నాటికి 9.5% కు పెంచడం జరిగింది. ఆ తరువాత మే 2013 బ్యాంకు రేటులో క్రమంగా క్షీణత కనపడుచున్నప్పటికి, జూలై 2013 లో ఒక్కసారిగా బ్యాంకురేటును 10.25% కు పెంచడం జరిగింది. 2014 జనవరి ఆఖరినాటికి బ్యాంకు రేటు 9% గా నమోదైంది.

భారత ఆర్థికవ్యవస్థలో ఆర్థిక కార్యకలాపాలను ప్రభావితం చేసే స్వతంత్ర పరికరంగా బ్యాంకురేటు పాత్ర పరిమితంగా ఉందని చెప్పొచ్చు. ఇందుకు మూడు ముఖ్యమైన కారణాలను పేర్కొనవచ్చు. అవి.

* దేశంలో వడ్డీరేటుల నిర్మాణాన్ని రిజర్వుబ్యాంకు నిర్వహణ చేస్తుంది. కాబట్టి ఆర్థికవ్యవస్థలో వివిధ వడ్డీరేట్లు బ్యాంకురేటుతో స్వయం ప్రవర్తకం కలిగి ఉండవు.
* డిస్కౌంట్ సౌకర్యానికి సంబంధం లేకుండా వాణిజ్య బ్యాంకులు కొన్ని ప్రత్యేక పున:విత్త సౌకర్యాలను కలిగి ఉంటాయి. కాబట్టి బ్యాంకురేటు పెరిగినప్పుడు వాణిజ్యబ్యాంకులు పున: డిస్కౌంటింగ్ ద్వారా రిజర్వుబ్యాంకు నుంచి విత్తసౌకర్యం పొందకుండా ఇతర మార్గాలను అనుసరిస్తాయి.
* దేశంలో వినిమయ బిల్లు మార్కెట్ ఇంకా బాగా అభివృద్ధి చెందలేదు. కాబట్టి ద్రవ్య మార్కెట్‌లోని వివిధ ఉపమార్కెట్‌ల వడ్డీరేట్లను బ్యాంకురేటు ప్రభావితం చేయదు.

## నగదు నిల్వల నిష్పత్తి (CRR), శాసనాత్మక ద్రవ్యత్వ నిష్పత్తి (SLR)

ఇదివరకే పేర్కొన్నట్లు 1934 సంవత్సరంలో రిజర్వుబ్యాంకు చట్టం ప్రకారం ప్రతి వాణిజ్య బ్యాంకు తన డిమాండు డిపాజిట్లలో 5 శాతం, కాలపరిమితి డిపాజిట్లలో 2 శాతం రిజర్వుబ్యాంకు వద్ద నగదు నిల్వలుగా పెట్టుబడి పెట్టవలసి ఉండేది. 1962 రిజర్వు బ్యాంకు సవరణ చట్టం (RBI Amendment Act 1962) ప్రకారం డిమాండు డిపాజిట్లు, కాలపరిమితి డిపాజిట్లు అనే తారతమ్యం లేకుండా మొత్తం డిపాజిట్లపై 3 శాతం నుంచి 15 శాతం వరకు నగదు నిల్వల రేటును పెంచే

రిజర్వు బ్యాంకు పొందగలిగింది. 1970 దశకంలో మరియు తరువాత కూడ ద్రవ్యోల్బణం పెరిగిన నేపథ్యంలోనూ, 1980 దశకంలో ప్రభుత్వలోటు పెరిగిన నేపథ్యంలో రిజర్వు బ్యాంకు నగదు నిల్వల నిష్పత్తి పరికరాన్ని ఉపయోగించింది ప్రభుత్వ-లో (ద్రవ్యోల్బణ) పరిస్థితిని అదుపు చేసింది. ఈ రేటు గరిష్ఠంగా 15 శాతానికి 1994 - 95 లో పెరిగింది. పట్టిక - 15.2 ద్వారా ఈ వివరాలు తెలుసుకోవచ్చు.

పట్టిక - 15.2

ఎంపిక చేసిన కొన్ని సంవత్సరాలలో నగదు నిల్వల నిష్పత్తి వివరాలు

| సంవత్సరం | నగదు నిల్వల నిష్పత్తి(%) | సంవత్సరం | నగదు నిల్వల నిష్పత్తి (%) |
|---|---|---|---|
| జూన్ 1973 | 5 | నవంబర్ 2007 | 7.5 |
| సెప్టెంబర్ 1973 | 7 | ఏప్రిల్ 2008 | 7.75 |
| 1989 | 10 | ఆగస్ట్ 2008 | 9.00 |
| 1994 - 95 | 15 | నవంబర్ 2008 | 5.50 |
| అక్టోబర్ 1997 | 8 | నవంబర్ 2009 | 5.00 |
| 2001 | 5.5 | ఏప్రిల్ 2010 | 6.00 |
| 2002 | 5.0 | జనవరి 2012 | 5.50 |
| జూన్ 2003 | 4.5 | నవంబర్ 2012 | 4.25 |
| 2005 | 5.0 | ఫిబ్రవరి 2013 | 4.00 |
| 2006 | 5.0 | ఫిబ్రవరి 2014 | 4.00 |
| జనవరి 2007 | 5.25 | | |

నరసింహం 1991 లో తన సిఫారసులలో ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో అత్యున్నత స్థాయిలో నగదు నిల్వల నిష్పత్తి (CRR) ఉండకూడదని సూచించారు. ఇవి బ్యాంకుల లాభాలను తగ్గిస్తాయని భావించి పరిగణించుకున్నారు. ఆ తర్వాత 1994-95 వరకు గరిష్ఠ స్థాయిలో ఉన్న CRR ని 2000-1 లో 8.0 శాతానికి తగ్గించడం జరిగింది. తిరిగి అక్టోబర్ 2001 లో దీన్ని 5.5 శాతానికి, జూన్ 2003 లో 4.5 శాతానికి తగ్గించడం జరిగింది. జనవరి 2007 నాటికి స్వల్పంగా 5.25 శాతానికి పెంచడం జరిగింది. తిరిగి 2010 నుండి నగదు నిల్వల నిష్పత్తి క్రమంగా తగ్గించడం జరుగుతుంది. ఫిబ్రవరి 2014 నాటికి దాన్ని 4 శాతానికి తగ్గించడం జరిగింది. అయినప్పటికీ దీన్ని క్రమా-నుగతంగా 3 శాతం కనిష్ఠ స్థాయికి చేర్చాలనేది రిజర్వ్ బ్యాంకు దీర్ఘకాలిక లక్ష్యం.

నగదు నిల్వలతోపాటు 1949 సంవత్సరం బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం సెక్షన్ 24 ప్రకారం వాణిజ్య బ్యాంకులు తమ నగదు డిపాజిట్లలో కొంత భాగాన్ని ప్రభుత్వ సెక్యూరిటీలలో లేదా ప్రభుత్వంతో ఆమోదం పొందిన సెక్యూరిటీలలో శాసనబద్ధంగా పెట్టుబడులుగా పెట్టాలనే నిబంధన ఉంది. దీన్ని శాసనాత్మక ద్రవ్యత్వ నిష్పత్తి (statutory Liquidity Ratio - SLR) అంటారు. మొదట 25 శాతంగా ఉన్న ఈ నిష్పత్తిని నవంబర్ 1972 వ సంవత్సరం 30 శాతానికి తరువాత వివిధ దశల్లో గరిష్ఠంగా 1991 సంవత్సరంలో 38.5 శాతానికి రిజర్వుబ్యాంకు పెంచింది. తద్వారా వాణిజ్యబ్యాంకుల పరపతి సృష్టించే సామర్థ్యం తగ్గి ద్రవ్యోల్బణం తగ్గు-ముఖం ఉండేది. పట్టిక -15.3 లో భారతదేశంలో 1972-2007

వివిధకాలంలో సంబంధ శాసనాత్మక ద్రవ్యత్వ నిష్పత్తి ...
చూపబడ్డాయి.

పట్టిక – 15.3

ఎంపిక చేసిన సంవత్సరంలో శాసనాత్మక ద్రవ్యత్వ నిష్పత్తి (SLR) వివరాలు

| సంవత్సరం | శాసనాత్మక ద్రవ్యత్వ నిష్పత్తి % | సంవత్సరం | శాసనాత్మక ద్రవ్యత్వ నిష్పత్తి % |
|---|---|---|---|
| 1972 | 25 | 2008 | 24.0 |
| 1990 | 38.5 | 2009 | 25.00 |
| 1997 | 25.0 | 2010 | 24.00 |
| 2007 | 25.0 | 2012 | 23.00 |
| | | 2014 | 23.00 |

1991 వ సంవత్సరం తన నివేదికను తయారుచేసిన నరసింహం కమిటీ ఎక్కువ శాతం SLR ని తీవ్రంగా ఖండించింది. ఈ చర్య బ్యాంకుల లాభాలను హరించడంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలు, వ్యాపారం మొదలైన రంగాల అభివృద్ధికి పరపతి బాగా తగ్గిందని ఆయన వాదించారు. అది కాకుండా, బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 24 వ సెక్షన్ ను ఆసరాగా చేసుకొని విత్తమంత్రిత్వశాఖ 38.5 శాతం మొత్తం బ్యాంకు డిపాజిట్లను తక్కువ వడ్డీ చెల్లించి తన స్వార్థానికి వాడుకొంటుందని నిలదీశారు. ప్రభుత్వం ఈ వనరులను అభివృద్ధి పథకాలకు కాకుండా ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు లాంటి నిర్వహణ వ్యయం కోసం వినియోగిస్తున్నదని కమిటీ అభిప్రాయపడింది. ఆ తరువాత అక్టోబర్ 1997 వ సంవత్సరం SLR ను 25 శాతానికి, ఆగస్టు 2012 లో 23 శాతానికి తగ్గించడం జరిగింది.

## బహిరంగ మార్కెట్ వ్యవహారాలు

ద్రవ్య మార్కెట్‌లో రిజర్వ్ బ్యాంకు తన సొంత చొరవ మీద ప్రభుత్వ ఆమోదం పొందిన ఇతర సెక్యూరిటీల అమ్మకం కొనుగోళ్ళు బహిరంగ మార్కెట్ వ్యవహారాలు అంటారు. ఈ అమ్మకం కొనుగోలు ప్రక్రియలో రిజర్వ్ బ్యాంకు, వాణిజ్య బ్యాంకులతో పాటు ఇతర విత్తసంస్థలు కూడా పాల్గొంటున్నారు. ద్రవ్యమార్కెట్ మూలధన మార్కెట్ బాగా అభివృద్ధిచెంది అర్హత ఉన్న సెక్యూరిటీల ఎక్కువగా ఉంటే ఈ బహిరంగ మార్కెట్ వ్యవహారాలు సఫలీకృతం అవుతాయి.

ఈ కారణంగా భారత రిజర్వ్ బ్యాంకు ఈ పరికరాన్ని అనేక సంవత్సరాలు వినియోగించలేదు. 1991 వ సంవత్సరం నుంచి విదేశీ మారక ద్రవ్య ప్రవాహం పెరిగి బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్యత్వ పరిమాణం వృద్ధిచెందింది. ఈ సమస్యను అతిక్రమించడానికి రిజర్వ్ బ్యాంకు బహిరంగ మార్కెట్‌లలో ప్రభుత్వ సెక్యూరిటీలను భారీ ఎత్తున అమ్మకం జరిపింది. వాణిజ్యబ్యాంకులు, ఇతర విత్తసంస్థలు వాటిని కొన్నప్పుడు వారివద్ద ఉండే అదనపు ప్రభుత్వం ద్రవ్యత్వం రిజర్వ్ బ్యాంకుకు బదిలీ అవుతుంది. తత్ఫలితంగా బ్యాంకుల పరపతి సృష్టించా సామర్థ్యం తగ్గడం జరుగుతుంది.

## గుణాత్మక పరపతి నియంత్రణ పరికరాలు

బ్యాంకురేటు, నగదు నిల్వల నిష్పత్తి, శాసనాత్మక ద్రవ్యత్వ నిష్పత్తి, బహిరంగ మార్కెట్ వ్యవహారాల వంటి పరిమాణాత్మక పరికరాలు ఆర్థికవ్యవస్థలో ఉండే మొత్తం ద్రవ్య సప్లై పరిమాణాన్ని


పెంచడం లేదా తగ్గించడం చేస్తాయి. కాని ద్రవ్యోల్బణం లాంటి సమస్య ఏదో ఒకటి, రెండు రంగాల వల్ల ఏర్పడితే ఆర్థికవ్యవస్థలోని అన్ని రంగాలను ప్రభావితం చేయడం సముచితం కాదు. ఈ కారణంగా బ్యాంకింగ్ రంగానికి ఆదేశాలను జారీచేయడానికి కొన్ని అధికారాలను రిజర్వుబ్యాంకు కల్పించడం జరిగింది. ఈ ఆదేశాలు కింది వాటికి సంబంధించినవిగా ఉంటాయి.

* ఎలాంటి కార్యక్రమానికి రుణాలు ఇవ్వాలి: ఏ కార్యక్రమానికి రుణాలు ఇవ్వరాదు.
* ఏమేరకు మార్జిన్ ద్రవ్యం ఖాతాదార్లు పెట్టుకోవాలి.
* రుణగ్రస్థుకు గరిష్ఠంగా ఎంత రుణం ఇవ్వాలి.
* బ్యాంకు తరపున ఎంతవరకు పూచీ ఇవ్వవచ్చు.
* వడ్డీరేటు ఇతర నిబంధనలు ఎలా ఉండాలి.

పై అంశాలతో కూడిన సెక్షన్ 21 ని రిజర్వుబ్యాంకు 1956 - 57 నుంచి సంపూర్ణంగా వినియోగించి, వ్యాపార కార్యక్రమాలను ధరల పెరుగుదలను అరికట్టే ప్రయత్నం చేస్తుంది. 1964 - 65 వ సంవత్సరం ఆహారధాన్యాలు, నూనెగింజలు, వనస్పతి లాంటి వస్తువుల వ్యాపారానికి వాణిజ్య బ్యాంకులు రుణాలు ఇచ్చినప్పుడు కనిష్ఠ మార్జిన్లు పాటించాలని రిజర్వుబ్యాంకు ఆజ్ఞాపించింది. దీంతో ఈ వస్తువుల కొరత ఉన్నందువల్ల వాటితో నల్ల వ్యాపారాన్ని. అక్రమ నిల్వలను అరికట్టడమే ఈ విధానం ముఖ్య ఉద్దేశం

నవంబర్ 1965 లో రిజర్వ్ బ్యాంకు ప్రవేశపెట్టిన పరపతి అనుమతి పథకం (Credit Authorisation scheme) కూడా ఒక విధమైన ఎంపిక చేసిన పరపతి నియంత్రణ విధానంగా భావించవచ్చు. ఈ పథకం ప్రకారం ఒక వ్యక్తికి ఒక కోటి రూపాయల కంటే మించి పరపతిని మంజూరు చేయడానికి రిజర్వ్ బ్యాంకు నుంచి ముందుగానే అనుమతి పొందవలసి ఉంటుంది. ఈ పరపతిని మంజూరు చేయడానికి రిజర్వ్ బ్యాంకు నుంచి ముందుగానే అనుమతి పొందవలసి ఉంటుంది. ఈ పరపతిని ఏప్రిల్ 1986 లో 6 కోట్లకు పెంచడం జరిగింది. ఉత్పత్తిదారుల న్యాయపరమైన పరపతి డిమాండ్‌ను పూరించడానికి జూలై 1987 నుంచి ఈ పథకాన్ని ఇంకా సరళీకృతం చేయడం జరిగింది. ఇతర ఎంపిక చేసిన పరపతి విధానాలను కూడా 1996 - 97 నుంచి సరళీకృతం చేయడం జరిగింది.

వాణిజ్య బ్యాంకులు విత్త క్రమశిక్షణ పాటిస్తున్నాయని నిర్ధారించడానికి, వాణిజ్య బ్యాంకులు మంజూరు చేసే 5 కోట్లకు పైబడిన మార్కెటింగ్ మూలధన రుణాలను, రెండు కోట్లకు పైబడిన దీర్ఘకాలిక రుణాలను రిజర్వ్ బ్యాంకు క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. రుణాలు మంజూరు అనంతరం నిఘా. చేసే ఈ పథకాన్ని పరపతి నిఘా ఏర్పాటు (Credit Monitoring) అంటారు.




ఈ మధ్య రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఉర్జిత్ పటేల్ రాజీనామా విషయములో ప్రతి పక్షాలు బిజేపి నాయకత్వములోని కేంద్ర ప్రభుత్వము అన్ని వ్యవస్థలతో పాటు రిజర్వ్ బ్యాంక్ వ్యవస్థను కూడా నాశనము చేస్తుంది అని గగ్గోలు పెట్టి రిజర్వ్ బ్యాంక్ పేరును ప్రజలకి బాగా ప్రాచుర్యానికి తెచ్చినాయి ప్రభుత్వ జోక్యం వల్ల రిజర్వ్ బ్యాంక్ సరిగా పనిచేయటం లేదని ప్రతిపక్షాలు వారి అభియోగము అసలు ఇంతకీ రిజర్వ్ బ్యాంక్ అంటే ఏమిటి దాని విధులు బాధ్యతలు ఏమిటి? అన్న విషయాలను సాధారణ పౌరులకు తెలియని వాటిని తెలుసుకుందాము.

రిజర్వ్ బ్యాంక్ దేశములోని మొత్తము బ్యాంకింగ్ సిస్టమును క్రమబద్ధీకరిస్తుంది. ఆ విధముగా మన దేశానికి ఆర్థికపరమైన స్థిరత్వాన్ని కల్పిస్తుంది. మన కరెన్సీ నోట్లు ముద్రణ దేశము

మొత్తం పరపతి విధానాన్ని, కరెన్సీ సిస్టం ను ఆపరేట్ చేస్తుంది. మన భారతదేశ బ్యాంకింగ్ రంగము అనే పిరమిడ్ లో పై మెట్టులో రిజర్వ్ బ్యాంక్ ఉంటుంది. బ్యాంకింగ్ వ్యవస్థకు రిజర్వ్ బ్యాంక్ ఉంటుంది బ్యాంకింగ్ వ్యవస్థకు రిజర్వ్ బ్యాంక్ కాపలాదారుడు అని చెప్పవచ్చు. అటువంటి బ్యాంక్ గురించి కొన్ని ముఖ్యమైన, సామాన్య ప్రజలకు తెలియని కొన్ని అంశాలను గురించి తెలుసుకుందాము.

1. రిజర్వ్ బ్యాంక్ ను హిల్టాన్ యంగ్ కమీషన్ రికమండేషన్ ఆధారముగా ఏప్రిల్ 1, 1935 లో ఒక ప్రయివేట్ సంస్థగా ప్రారంభించారు 1949 లో ఈ బ్యాంక్ ను జాతీయము చేసి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా నామకరణము చేశారు.
2. ఈ బ్యాంక్ ఆర్థిక సంవత్సరము జూలై ఒకటిన ప్రారంభమయి జూన్ 30 తో ముగుస్తుంది.

* కరెన్సీ నోట్ల ముద్రణ బాధ్యత ఈ బ్యాంక్ ది నాణేల ముద్రణ మరియు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాదే
* 2003 లో RBI ఐదు, పదివేల రూపాయల నోట్లను రద్దు చేసింది మళ్ళీ 1954 లో ప్రవేశపెట్టి 1978 లో వాటిని నల్ల ధనాన్ని అరికట్టే ప్రయత్నములో రద్దు చేసింది RBI 1934 చట్టము ప్రకారము RBI కి ఈ నోట్లను ప్రింట్ చేసే అధికారము ఉంది.
* జూన్ 1948 వరకు పాకిస్తానుకు, ఏప్రిల్ 1947 వరకు బర్మా (మయన్మార్) కు సెంట్రల్ బ్యాంక్ వ్యవహరించింది.
* RBI లో క్లాస్ 1 క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగస్తులు ఉంటారు. క్లాస్ 2 ఉద్యోగస్తులు ఉండరు.

* RBI గవర్నర్ గా చేసి ప్రధాన మంత్రి పదవి చేపట్టిన వ్యక్తి మన్ మోహన్ సింగ్ మాత్రమే ఈయన 1982 నుండి 85 వరకు గవర్నర్‌గా ఉన్నారు.

* RBI గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటి భారతీయుడు సి.డి దేశ్‌ముఖ్ ఈయన RBI గవర్నర్లలో మూడవవారు ఈయన హయాంలోనే RBI ప్రైవేట్ షేర్ హోల్డర్ల సంస్థ నుండి ప్రభుత్వ రంగ సంస్థగా మార్పు చెందింది కానీ ఈయన బ్యాంకుల జాతీయకరణను వ్యతిరేకించిన వ్యక్తి

* RBI మొత్తము దేశములో 29 కార్యాలయాలను కలిగి ఉన్నది. ఇంచుమించు ఈ కార్యాలయన్నీ రాష్ట్ర రాజధానులలోనే ఉన్నాయి.

* RBI తన ముంబాయి ప్రధాన కార్యాలయము ఆవరణలో మానిటరీ ప్రదర్శన శాలను నిర్వహిస్తుంది.

* RBI లోగో కు ప్రేరణ అప్పటి ఈస్ట్ ఇండియా కంపెనీ వారి డబుల్ మొహర్

* RBI గవర్నర్ 5, 10, 100, ఇతర డినామినేషన్ నోట్ల పై సంతకము చేస్తారు ఒకటి లేదా రెండు రూపాయల నోటు పై ఆర్థిక శాఖ సెక్రటరీ సంతకము ఉంటుంది.

* భారతదేశములో రెండు కంపెనీలకు చెందిన ప్రింటింగ్ ప్రెస్ లు రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యములో నోట్లను (కరెన్సీ) ముద్రిస్తాయి. ము-ద్రణ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు కర్ణాటక మైసూర్ లోను, వెస్ట్ బెంగాల్ సల్బోనిలోను ఈ [illegible]. ఇకపోతే ఇవి 16 భాషలలో నోట్లు [illegible] నాసిక్

తయారీ కర్మాగారాలు, సెక్యూరిటీ సంబంధించిన పేపర్ తయారీ కర్మాగారము ముద్రణ శాఖ ఆధ్వర్యములో పనిచేస్తాయి. ప్రస్తుతము మనదేశములో సర్క్యులేషన్ లో ఉన్న నోట్లు నాణేల విలువ అధి-కంగా 17.77 లక్షల కోట్లు. మొత్తము సర్క్యులేషన్ లో ఉన్న కరెన్సీ విలువ 14.1 లక్షల కోట్లు. డిమానిటైజేషన్ వల్ల పనికిరాకుండా పోయిన నోట్లు 86% కొత్త నోట్ల ముద్రణకు అయ్యే ఖర్చు 12,000 కోట్ల రూపాయలు.



## సెంట్రల్ బోర్డు

జూన్ 27, 2006 న. భారత ప్రభుత్వము కొంత బోర్డు డైరెక్టర్ల నియామకాలను ప్రకటించింది. ఇందులో 13 సభ్యులున్నారు. ఇందులో ప్రేమ్ జి మరియు కుమారమంగళం బిర్లాలు ఉన్నారు.

ఇతర సభ్యులు :

* సురేష్ టెండూల్కర్, ఆర్థికవేత్త మరియు సభ్యుడు. ప్రధానమంత్రి సలహామండలి.
* యు. ఆర్. రావు, మాజీ ఛైర్మన్, ఇస్రో (ISRO) మరియు ఛైర్మన్ పరిశో మండలి, భౌతిక పరిశోధనాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్.
* లక్ష్మి చంద్, రిటైర్డ్ IAS ఆఫీసరు.
* శశిరాథ కుమార్ నెవోంతియా, ఛైర్మన్, అంబుజా సిమెంట్.
* వి. వైద్యనాథన్, మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీ
* యమ్.మహాన్ శర్మ FRS, మాజీ డైరెక్టరు, ముంబై విశ్వవిద్యాలయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ.
* డి. జయ వర్ధనవేలు, ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు, లక్ష్మి మెషిన్ వర్క్స్ లిమిటెడ్.

మనదేశ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గతంలో రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా పనిచేసినారు. రిజర్వ్ బ్యాంకుకు దేశవ్యాప్తంగా 22 ప్రాంతీయ కార్యాలయాలు కలవు.

## ఆర్థిక స్థిరత్వం సాధించడంలో రిజర్వ్ బ్యాంకు ద్రవ్య విధాన పాత్ర:-

రిజర్వ్ బ్యాంకు అనేక ఉద్దేశాలను కలిగి ఉన్నప్పటికీ, ద్రవ్యోల్బణాన్ని నియంత్రణ చేసి ఆర్థికవ్యవస్థలో స్థిరత్వం సాధించడం ఒక ముఖ్యమైన ఉద్దేశంగా భావించబడుతుంది.

1970-71 నుంచి డిసెంబర్ 2013 వరకు భారత ఆర్థికవ్యవస్థలో ఉత్పన్నమైన ద్రవ్యోల్బణరేటు ద్రవ్య సప్లై పరిమాణం, రిజర్వ్‌బ్యాంకు ప్రధాన [illegible] ద్రవ్య పరపతి నియంత్రణ విధాన పరికరాలైన బ్యాంకు రేటు, శాసనాత్మక ద్రవ్యత్వ రేటు, స్వల్పకాలిక నగదు నిల్వల రేటు, రెపోరేటు, ప్రతి రెపోరేటు మొదలైన రేట్లలో మార్పులకు సంబంధించిన సమాచారాన్ని పట్టిక -15.5 లో కనపరచడం జరిగింది.

1970 దశకంలో టోకు ధరల సూచీ (whole sale price Index) ఆధారంగా లెక్కించిన సగటు ద్రవ్యోల్బణ రేటు -1.1 శాతం నుంచి 20.2 శాతం వరకు నమోదైంది. భారత పాక్ యుద్ధం, ఒపెక్ (OPEC) దేశాలు సృష్టించిన ముడి చమురు సంక్షోభం ఇందుకు ప్రధాన కారణాలుగా పేర్కొనవచ్చు. వీటివల్ల ఉత్పన్నమైన 10.7 శాతం సగటు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి బ్యాంకురేటును 6 నుంచి 9 శాతం మధ్య రెండు సార్లు సవరించడం జరిగింది. నగదు నిల్వల రేటును 3 నుంచి 7 శాతం మధ్య 18 సార్లు శాసనాత్మక ద్రవ్యత్వ రేటును 27 నుంచి 34 వరకు 7 సార్లు సవరించడం జరిగింది. అలాగే 1980-81, 1989-90 సంవత్సరాల మధ్య 4.4 శాతం నుంచి 9.3 శాతం వరకు ద్రవ్యోల్బణం వ్యాపించి సగటు ద్రవ్యోల్బణం 8.0 శాతంగా నమోదైంది.

ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన 1990 దశకంలో సగటు ద్రవ్యోల్బణ రేటు 7.3 శాతంగా లెక్కించబడినప్పటికీ. ద్రవ్యోల్బణ వ్యాప్తి 1.6 నుంచి 13.7 శాతంగా నమోదైంది. అయితే అదుపులేని ఆర్థికాభివృద్ధిని వేగవం-తం చేయటానికి బ్యాంకు రేటును 8 నుంచి 12 శాతం మధ్య 9 సార్లు సవరించడం జరిగింది. 2000-01, 2009-10 దశకంలో ద్రవ్యోల్బణం తీవ్రత కొంతమేరకు తగ్గించడం తగ్గు ముఖం పట్టి 3.4 నుంచి 8.10 శాతం మధ్య నమోదైనది. కాబట్టి దీర్ఘకాలిక బ్యాంకు రేటు పరిధిలో 6.0 నుంచి 7.8 శాతం మధ్య 7 సార్లు మాత్రమే సవరించడం జరిగింది. కానీ ఆర్థిక వ్యవస్థల పరిస్థితి ఆధారంగా స్వల్పకాలిక నగదు నిల్వల నిష్పత్తిని 4.5 నుంచి 9.0 శాతం మధ్య సుమారు 27 సార్లు సవరించడం జరిగింది.

కానీ నరసింహన్ కమిటీ చేసిన సిఫార్సులకు అనుగుణంగా శాసనాత్మక ద్రవ్యత్వ నిష్పత్తిని 24 శాతం నుంచి 25 శాతం మధ్య రెండు సార్లు మాత్రమే సవరించడం జరిగింది.

ద్రవ్యోల్బణ రేట్లలో, రిజర్వు బ్యాంకు విధాన రేట్లలోని మార్పు

| కాలం | ద్రవ్యోల్బణం (టోకుధరలు) | భా. బ్యాంకు రేటు | నగదు నిల్వల నిష్పత్తి | శాసనాత్మక ద్రవ్యత్వ నిష్పత్తి | రెపో రేటు | ప్ర.రె.రే |
|---|---|---|---|---|---|---|
| 1970 - 71 నుంచి 1978 - 80 | సగటు 10.7% 1.1% నుంచి 20.2% | Δ = 2 6% నుంచి 9% | Δ = 18 3% నుంచి 7% | Δ = 7 27% నుంచి 34% | – | – |
| 1980 - 81 నుంచి 1989 - 90 | సగటు 8.0 4.4% నుంచి 9.3 | Δ = లేదు 9% | Δ = 17 6% నుంచి 15% | Δ = 10 34% నుంచి 38.5% | – | – |
| 1990 - 91 నుంచి 1999 - 2,000 | సగటు 7.3 1.6% నుంచి 13.7% | Δ = 9 8% నుంచి 12% | Δ = 23 9% నుంచి 15% | Δ = 9 25% నుంచి 38.5% | – | – |
| 2000 - 01 నుంచి 2009 - 2010 | 3.4% నుంచి 8.10% | Δ = 7 6.0% నుంచి 7.8% | Δ = 27 4.5 నుంచి 9.0% | Δ = 2 24% నుంచి 25% | Δ = 25 4.75% నుంచి 9.00% | Δ = 19 3.25% నుంచి 6.75% |
| 2010 - 11 నుంచి 2013 - 2014 డిసెంబర్ 2013 వరకు | 6.0% నుంచి 9.6% | Δ = 2 6.0% నుంచి 9.5% | Δ = 4 4% నుంచి 6% | Δ = 2 23% నుంచి 24% | Δ = 16 5.25% నుంచి 8.25% | Δ = 15 3.75% నుంచి 7.5% |

ద్రవ్యోల్బణ రేట్లలో, రిజర్వుబ్యాంకు విధాన రేట్లలో వచ్చిన స్వల్పకాలిక ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొని ధరల స్థిరత్వాన్ని ఏర్పరచటానికి

కొనసాగింపు 2000 సంవత్సర దశకంలో రెపోరేటు. రివర్స్ రెపోరేటు పై ఎక్కువ-గా ఆధారపడింది. ఈ దశకంలో రెపోరేటును 4.25% నుండి 9.0% మధ్య పరిస్థితులకనుగుణంగా 25 సార్లు సవరించడం జరిగింది. అలాగా రివర్స్ రెపోరేటును 3.25% నుండి 6.75% మధ్య 19 సార్లు సవరిం-చడం జరిగింది.

2010 - 11, 2013 - 14 సంవత్సరాల మధ్య పట్టికలో కనబడుతున్నట్లు ద్రవ్యోల్బణ వ్యాప్తి తగ్గినప్పటికి అది ఇంకా ఎక్కువ స్థాయిలో అంటే 6.0% నుండి 9.6% వరకు నమోదైంది. 1990 దశకం పరిస్థితి లాగా పునరావృతం కావడంతో ద్రవ్యోల్బణం బ్యాంకు రేటును కూడా ఎక్కువ స్థాయిలో అంటే 6% నుండి 9.5% మధ్య రెండు సార్లు సవరించడం జరిగింది. అలాగా నగదు నిల్వల రేటును 4% నుండి 6% మధ్య 4 సార్లు కాగా -ద్రవ్యత్వ రేటును 23% నుండి 24% మధ్య రెండు సార్లు సవరించడం జరిగింది. గడిచిన దశకం లాగే ఈ దశకంలో కూడా ద్రవ్య -బ్యాంకు ఆర్థిక వ్యవస్థ యాజమాన్యం కోసం స్వల్పకాలిక పరికరాలైన రెపోరేటు రివర్స్ రెపోరేట్లు పై ఎక్కువ విశ్వాసం పెట్టింది. ఈ 4 సంవత్సరాల కాలంలోనే రెపోరేటును 16 సార్లు రివర్స్ రెపోరేటును 15 సార్లు సవరించడం జరిగింది. తత్ఫలితంగా టోకు ధరల ద్రవ్యోల్బణం రెండు అంకెల స్థాయి నుండి స్వల్పంగా తగ్గించినప్పటికి చిల్లర ద్రవ్యోల్బణ సూచి 2012 - 13, 2013 - 2014 సంవత్సరాల్లో 10 శాతం మించి నమోదైనది.

బ్యాంకులు తమ డిపాజిట్లను, రుణగ్రహీతలను నిర్వహించుకోవటానికి
స్వేచ్ఛ కలిగి ఉన్న భారతదేశ సరళీకృత విత్త వ్యవస్థలో రిజర్వుబ్యాంకు
విధాన సూచికల ద్వారా ఆశించిన ఫలితాలను సాధించడం వెనుక
-వాళ్ళని చెప్పాలి. ఆర్థికవ్యవస్థలోని నిర్మాణాత్మక పరిమితులతో పాటు,
డిపాజిట్లపై చెల్లించవలసిన వడ్డీ మొత్తం ప్రభుత్వ రుణ పరిమాణం
పెరిగిపోని రుణాలు ద్రవ్యోల్బణం మొత్తాన్ని మొదలైన అంశాలు
ద్రవ్య విధానం అమలుకు ముఖ్యమైన అడ్డంకులుగా భావించవచ్చు.

భారత రిజర్వు బ్యాంకు ద్రవ్య విధాన మదింపు :-

సంప్రదాయకంగా ఒక కేంద్రబ్యాంకు నిర్వహించా ఇన్ని విధుల
-తో పాటు. భారత రిజర్వుబ్యాంకు ఆర్థికాభివృద్ధికి తోడ్పడే ద్రవ్య విధానం
రూపొందించి అమలుపరుస్తోంది. ఆర్థికాభివృద్ధిని సాధించడానికి అవసరమైన
పెట్టుబడి రుణాలు లభ్యమయ్యే విధంగా ఏర్పాట్లు చేయడంతోపాటు తద్వారా
ఆర్థికవ్యవస్థలో ఉత్పన్నమయ్యే ద్రవ్యోల్బణ పరిస్థితులను అదుపుచేయడా
-నికి రిజర్వుబ్యాంకు అనువైన విధంగా తన ద్రవ్య విధాన
పరికరాలను రూపొందించుకుంది. బ్యాంకురేటు నగదు నిల్వలలోని మార్పు
-లు బహిరంగ మార్కెట్ వ్యవహారాలు మొదలైన పరిమాణాత్మక
ద్రవ్య విధాన పరికరాలు భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతు
-న్న దేశాల్లో పరిమితమైన వ్యవహారాలు మొదలైన పరిమాణాత్మక

ద్రవ్య విధాన పరికరాలు భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పరిమితమైన అనువర్తన కలిగి ఉంటాయి. కాబట్టి గుణాత్మక పరికరం పైన భారత రిజర్వు బ్యాంకు ఎక్కువగా ఆధారపడి ఉంది.

అంతర్జాతీయ కారణాల వల్ల దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితి అదుపు తప్పినప్పుడు పలు కుదింపు చర్యలను పాటించడం ద్వారా రిజర్వుబ్యాంకు ద్రవ్యోల్బణ పరిస్థితిని అరికట్టగలిగింది. ఏప్రిల్ 1991 మార్చి 2005 ల సంవత్సరాల మధ్య వార్షిక $M_1$, $M_3$ పెరుగుదల రేట్లు క్రమంగా 14.8 శాతం 16.5 శాతంగా నమోదైనాయి. ఇదే కాలంలో వర్తమాన ధరల్లో లెక్కించబడిన స్థూలజాతీయోత్పత్తి 13.5 శాతం పెరిగింది. ద్రవ్యోల్బణ పరిస్థితులు ఉత్పన్నమవడానికి ఇదివరాల కారణంగా పేర్కొనవచ్చు 1995-96, 2012-13, సంవత్సరంలో రిజర్వు బ్యాంకు విదేశీ మారక ద్రవ్య మార్కెట్‌లో ప్రవేశించింది. ఆగ్నేయా ఆసియా దేశాలలో ఏర్పడిన సంక్షోభం భారతదేశానికి పాకకుండా ఉండటానికి జనవరి 1996 లో ఆ తరువాత 1997 రిజర్వుబ్యాంకు పలుచర్యలు చేపట్టి డాలర్ దృష్ట్యా రూపాయి మారకద్రవ్యరేటును స్థిరత్వం చేయగలిగింది. ఈ విధంగా భారత రిజర్వు బ్యాంకు అనుసరించి పాటించిన ద్రవ్య విధానం సఫలీకృతమైన ఫలితాలను ఇస్తుంది.

The End.